



మొయినాబాద్- చిలుకూరు రోడ్డులో విద్యుత్ స్తంభాలకు అల్లుకున్న చెట్ల తీగలు

అల్లుకున్న నిర్లక్ష్యం

మొయినాబాద్, చిలుకూరు రోడ్డులో ఉన్న విద్యుత్ స్తంభాలకు చెట్ల తీగలు ప్రమాదకరంగా అల్లుకున్నాయి. అధికారులు పట్టించుకోకపోవడంతో తరచూ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుంది. చెట్లకు కరెంటు ప్రసారమైతే మనుషులకు, జీవాలకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా వాటిని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

మొయినాబాద్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి)



ప్రారంభించి వదిలేశారు!



- నిరుపయోగంగా చేవెళ్ల రైతుబజార్
- రూ. 95లక్షల ప్రజాధనం వృథా
- మార్కెటింగ్ శాఖ అధికారుల పర్యవేక్షణ కరువు
- అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిన వైనం

8

24 గంటల కరెంటుపై అపోహలొద్దు



- జనవరి 24వరకు విద్యుత్ సమస్యలన్నీ పరిష్కరిస్తాం
- వినియోగదారుల సదస్సులో రాజేంద్రనగర్ ఎస్ఈ శ్రీరామ్మోహన్

8

డీ హబ్‌కు జబ్బు!

తెలంగాణ డయాగ్నస్టిక్స్ సెంటర్‌లో పనిచేయని యంత్రాలు

- 15రోజులుగా నిలిచిన రోగ నిర్ధారణ పరీక్షలు
- పేదలకు తప్పని ఆర్థిక భారం
- ప్రైవేట్ కేంద్రాలను ఆశ్రయిస్తున్న రోగులు
- పట్టించుకోని అధికారులు





చేవెళ్లలోని కమ్యూనిటీ ఆసుపత్రి

ఏదైనా సుస్తీ చేస్తే వైద్య పరీక్షలు చేయించుకోవడం పేదలకు భారంగా మారింది. ప్రైవేట్‌లో వాటికయ్యే వేల రూపాయల డబ్బులు భరించలేని పరిస్థితి వారిది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అన్ని రకాల వైద్య పరీక్షలు అందుబాటులో ఉండవు. ఈ నేపథ్యంలో జాతీయ వైద్య ఆరోగ్య మిషన్ పథకంలో భాగంగా తెలంగాణ డయాగ్నస్టిక్స్ హబ్ సేవలను(డీ హబ్) ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. కొన్నిరోజులుగా ఈ హబ్‌కు జబ్బు చేసింది. యంత్రాలు పనిచేయక రోగ నిర్ధారణ పరీక్షలు నిలిచిపోయి రోగులు అవస్థలు పడుతున్నారు. దీంతో ప్రైవేట్‌కు పరుగులు తీస్తున్నారు.

రంగారెడ్డి అర్బన్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ డయాగ్నస్టిక్స్ హబ్ సేవలు(డీ హబ్) 2018 జనవరిలో ప్రారంభమయ్యాయి. తొలుత హైదరాబాద్‌కే పరిమితమైన ఈ సేవలను ఆ తర్వాత అన్ని జిల్లాలకు విస్తరించారు. ఉమ్మడి జిల్లాలోని నిరుపేదలకు వైద్య పరీక్షల భారాన్ని



వికారాబాద్‌లోని రోగ నిర్ధారణ పరీక్ష కేంద్రంలో పాడైన మిషన్లు

తగ్గించేందుకు వికారాబాద్ జిల్లా కేంద్రంలో దీనిని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రం పరిధిలోకి ఆలూరు, బంట్వారం, బషీరాబాద్, బొంరాస్‌పేట్, చందనవెల్లి, చన్‌గొముల్, చేవెళ్ల, చిట్యాల్, ధారూరు, దోమ పీహెచ్‌సీలతో పాటు కొడంగల్ సీహెచ్‌సీ, కొడంగల్ పీహెచ్‌సీలు ఉన్నాయి. అలాగే కొందుర్గు, కోట్‌పల్లి, కుల్కచర్ల, మర్పల్లి, మొయినాబాద్, మోమిన్‌పేట్, నాగసముద్ర, నవల్గా పీహెచ్‌సీలు, పరిగిలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌తో పాటు పెద్దేముల్ పీహెచ్‌సీ, పూడూరు, రామయ్యగూడ, షాబాద్, శంకర్‌పల్లి, సిద్దులూరు పీహెచ్‌సీలు ఉన్నాయి. తాండూరు డీహెచ్‌తో పాటు యూపీహెచ్‌సీ, తాండూరు ఎంసీహెచ్, తాండూరు పీహెచ్‌సీ, వికారాబాద్‌లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, అలాగే

మిగతా 7వ పేజీలో...

సమాచారం

నేటి నుంచి పత్తి కొనుగోళ్లు

ఆమనగల్లు, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఆమనగల్లు మార్కెట్ యార్డ్ పరిధిలో సోమవారం నుంచి పత్తి కొనుగోళ్లు ప్రారంభించనున్నట్లు మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మార్కెట్ పరిధిలో మూడు పత్తి మిల్లులను సీసీఐ కొనుగోలు కేంద్రాలుగా ప్రభుత్వం నోటిఫై చేసిందని చెప్పారు. ఆకుతోటపల్లి, పోలెపల్లి గేటు, తలకొండపల్లి పత్తి మిల్లులలో సీసీఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలలో పత్తిని విక్రయించి రైతులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని కోరారు. దళారులను ఆశ్రయించి మోసపోద్దని సూచించారు. పత్తి క్వింటాళ్ ధర రూ.7521 ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. తేమ శాతం 8 ఉంటే మద్దతు ధర వస్తుందని, అంతకంటే పెరిగితే ధర తగ్గుతుందన్నారు. 9 శాతానికి రూ.7445.79, పది శాతానికి రూ.7370.58, 11శాతానికి రూ. 7295.37, 12శాతానికి రూ.7220.16 చెల్లిస్తారని వివరించారు. పత్తిలో తేమ శాతం 12 కంటే ఎక్కువగా ఉంటే సీసీఐ కొనుగోలు చేయదని తెలిపారు.

కందుకూరులో ధాన్యం కొనుగోళ్లు

కందుకూరు, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): మండల సహకార సంఘం కార్యాలయ ఆవరణలో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు చైర్మన్ డి.చంద్రశేఖర్, వైస్ చైర్మన్ గోపిరెడ్డి విజేందర్‌రెడ్డి తెలిపారు. ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ.2320, కామన్ గ్రేడ్ రకానికి క్వింటాలుకు రూ.2300 మద్దతు ధర ఇవ్వనున్నట్లు తెలిపారు. దీంతో పాటు సన్నరకానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

బకాయిలు చెల్లించాలని నోటీసులు

యాచారం, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : యాచారం మండల సొసైటీలో రుణాలు తీసుకున్న రైతులకు బకాయిలు చెల్లించాలని సొసైటీ అధికారులు శనివారం నోటీసులు జారీ చేశారు. మండలంలోని 350 మంది రైతుల నుంచి రూ.6కోట్ల50లక్షల బకాయిలు రావాల్సి ఉంది. వాటిని చెల్లించాలని సొసైటీ సిబ్బంది కోరినా రైతుల నుంచి స్పందన రాలేదు. దీంతో నోటీసులు జారీ చేసినట్లు సొసైటీ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, సీఈవో నాగరాజు తెలిపారు.



నిర్మాణ రంగం కుదేలు

- భారీగా తగ్గిన సిమెంట్, స్టీల్ ధరలు
- ఆఫర్లు ప్రకటించినా పెరగని అమ్మకాలు
- ఐదేళ్ల తర్వాత మరోసారి సంక్షోభం
- మార్కెట్‌లోకి కొత్తగా 25కిలోల సిమెంట్ బ్యాగులు

7

రియల్ ఎస్టేట్ రంగం కుప్పకూలడం, కాంట్రాక్టర్లకు బిల్లులు రాక అభివృద్ధి పనులు నిలిచిపోవడం, హైడ్రా ప్రభావంతో భవనాలు, డ్రెయినేజీలు, సీసీ రోడ్ల నిర్మాణాలు ఎక్కడికక్కడ తగ్గిపోయాయి. దీంతో ఒక్కసారిగా సిమెంట్, స్టీల్ అమ్మకాలు క్షీణించడంతో ధరలు తగ్గాయి. అమ్మకాలకు ఆఫర్లు పెట్టినా సిమెంట్ సేల్స్ పెరగడం లేదని వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

తాండూరు, నవంబరు 3(ఆంధ్రజ్యోతి)



కీసరగుట్టపై భక్తుల కోలాహలం

నేడు దీపోత్సవం, హాజరుకానున్న మంత్రి కొండా సురేఖ



స్వామివారి దర్శనానికి క్యూలో వేచి ఉన్న భక్తులు

కీసర, నవంబరు, 3(ఆంధ్రజ్యోతి): కీసరగుట్టలో భక్తుల సందడి నెలకొంది. కార్తీక మాసం, ఆదివారం సెలవు రోజు కావడంతో భక్తులు పెద్ద సంఖ్యల్లో విచ్చేశారు. కార్తీక మాసోత్సవంలో భాగంగా రెండోరోజు గర్భాలయంలోని మూలవిరాట్‌కు మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులు అభిషేకాలు, అర్చనలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకున్నారు. కాగా, నేడు కార్తీకమాసం మొదటి సోమవారాన్ని పురస్కరించుకొని స్వామివారికి నానావిధ ఫల రసాభిషేకం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో సాయంత్రం ఆరు గంటలకు దీపోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నారు. ముఖ్య అతిథిగా దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హాజరుకానున్నట్లు అధికారులు తెలిపారు. కాగా, ఆలయ చైర్మన్ నాగలింగం శర్మ, ఈవో సుధాకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సురభి నాట్యమండలి వారిచే మాయాబజార్ నాటకాన్ని ప్రదర్శించారు. ఈ ప్రదర్శన అక్కడకు వచ్చిన భక్తులను అలరించింది.

లక్ష్మీనరసింహస్వామి సేవలో నవీన్ మిట్టల్

కార్తీక మాసం సందర్భంగా చీర్యాల్ లక్ష్మీనరసింహస్వామిని రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ, ధర్మకర్త శ్రీహరి గౌడ్, అర్చకులు వారికి పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ మహామండపంలో దంపతులిద్దరికీ స్వామివారి జ్ఞాపికను అందజేసి సత్కరించారు.



సీఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న మల్లికరాఘువేందర్, పక్కన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

క్రీడలకు ప్రభుత్వ ప్రోత్సాహం

- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- సీఎంను కలిసిన వెయిట్ లిఫ్టర్ మల్లికరాఘువేందర్

శంషాబాద్ రూరల్, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని, క్రీడలకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శంషాబాద్‌లోని గొల్లపల్లికి చెందిన వెయిట్ లిఫ్టర్ మల్లికరాఘువేందర్, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆదివారం సీఎంని ఆయన నివాసంలో కలిశారు. అనంతరం రేవంత్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యమిస్తూ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు కృషి చేస్తోందని చెప్పారు. టీ20 క్రికెట్ ప్రపంచ కప్‌లో రాణించిన మహ్మద్ సిరాజ్‌కు డీఎస్పీ ఉద్యోగం ఇచ్చిన విషయం ఆయన గుర్తుచేశారు. ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ... తన నియోజకవర్గంలో వెయిట్ లిఫ్టర్ మల్లికరాఘువేందర్ ఉండడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇప్పటి ఆమె అంతర్జాతీయ వెయిట్ లిఫ్టింగ్‌లో పలు గోల్డ్ మెడళ్లు సాధించిందని చెప్పారు. మున్ముందు ఆమెను అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే చెప్పారు. మల్లికరాఘువేందర్ మాట్లాడుతూ... సీఎంను కలవడం చాలా సంతోషంగా ఉందని ఆమె అన్నారు. ఎమ్మెల్యే తనను ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం తనను గుర్తించి ఆదుకోవాలని మల్లిక రాఘువేందర్ సీఎం రేవంత్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు.

అణగారిన కులాలకు రాజ్యాధికారమే లక్ష్యం

- 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ
- నియంత పాలన సాగిస్తున్న సీఎం రేవంత్
- ఈనెల 5 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 15 వేల కిలోమీటర్ల పాదయాత్ర
- డీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు విశారదన్ మహరాజ్
- ఆదిభట్లలో మహా సమ్మేళనం



మాట్లాడుతున్న డాక్టర్ విశారదన్ మహరాజ్

ఆదిభట్ల, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : బీసీ, ఎస్సీ, ఎస్టీ అణగారిన కులాలకు రాజ్యాధికారం సాధించడమే డీఎస్పీ(ధర్మ సమాజ్ పార్టీ) లక్ష్యమని రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహరాజ్ అన్నారు. ఆదిభట్ల మున్సిపాలిటీ కొంగరకలాన్‌లోని కల్వకోలు భూపాల్ రెడ్డి గార్డెన్‌లో ఆదివారం పార్టీ రాష్ట్రస్థాయి కార్యకర్తల మహాసమ్మేళనంలో భాగంగా బీసీ ఉద్యమం, విద్య, వైద్యంపై వైజ్ఞానిక అంశాలపై ఒక్క రోజు సదస్సు నిర్వహించారు. ఆయా అంశాలపై వక్తలు మాట్లాడారు. అనంతరం డీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి బరిగల దుర్గాప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విశారదన్ మహరాజ్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు లక్ష్యాలు నెరవేరలేదని, పేదలు అణగారిన వర్గాల జీవితాలలో ఏ మార్పు రాలేదన్నారు. 420 హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. సీఎం నియంత పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై డీఎస్పీ యుద్ధ ప్రకటిస్తుందని పేర్కొన్నారు. హామీల అమలు కోసం రాష్ట్ర వ్యాప్తంగా 15వేల కిలోమీటర్ల మహా పాదయాత్ర చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈనెల 5న ఆదిలాబాద్ నుంచి ప్రారంభించే ఈ యాత్ర 2028 వరకు కొనసాగుతుందన్నారు. డీఎస్పీ అధికారంలోకి వస్తే విద్య, వైద్యం ఉచితంగా అందించడమే కాకుండా.. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలలో అమెరికాలాంటి ఉన్నత ప్రమాణాలు కలిగిన స్కూళ్లను నిర్మిస్తామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఈశ్వరయ్య మాట్లాడుతూ ప్రజల హక్కులను హరిస్తూ నియతృత్వ పాలన సాగిస్తున్న పాలకులపై న్యాయ, ధర్మ పోరాటం చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీల వర్గీకరణ అవసరమని, అవి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేయాలన్నారు. కేవలం రాష్ట్రాలు మాత్రమే చేయాలనడం సుప్రీం కోర్టు చెప్పడం సరికాదన్నారు. కార్యక్రమంలో ఎంపీ ఫౌండేషన్ జాతీయ కన్వీనర్ ఆర్. వెంకట్‌రెడ్డి, ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శులు దుర్గాప్రసాద్, అన్నెల లక్ష్మణ్, హరీష్ గౌడ్, వినోద్ యాదవ్, రాఘవేంద్ర, రెహమాన్, సుమన్, శ్రీకాంత్, కార్తీక్, రవీందర్ పాల్గొన్నారు.

క్రీడాకారులకు అండగా ఉంటాం

ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి గుత్తా జ్వాల తండ్రి క్రాంతికుమార్



బహుమతులు అందిస్తున్న గుత్తా జ్వాల తండ్రి క్రాంతికుమార్

మొయినాబాద్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులకు పూర్తి సహకారం అందజేస్తామని ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి గుత్తా జ్వాల తండ్రి క్రాంతి కుమార్ తెలిపారు. గుత్తా జ్వాల అకాడమీ స్థాపించి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన మెగా టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచిన మొయినాబాద్ మండలం పెద్ద మంగళారం గ్రామానికి చెందిన చేగూరి మహరాజ్ గౌడ్, పడమటి జనార్దన్‌రెడ్డికు ఆదివారం ఆయన బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. క్రీడాకారుల్లో మరింత నైపుణ్యం పెంపొందించేందుకు అకాడమీ స్థాపించామన్నారు. ఇక్కడ నైపుణ్యం కలిగిన కోచ్‌లు అందుబాటులో ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో గుత్తా జ్వాల తల్లి ఎల్లన్‌గుత్తా, క్రీడాకారులు ఉన్నారు.

ఈనెల 08న బ్రహ్మాండమైన విడుదల



ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్

NTR CINEMAS



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.30,2.30,6.00,9.30
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.50pm | PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 1.20pm | INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 12.25pm

రాధిక 70 - వరంగల్ | లలిత మహల్ - నిజామాబాద్ | బాలాజీ 70 ఎంఎం ఎ/సి - జగిత్యాల
SVC శ్రీతిరుమల - ఖమ్మం | వెంకటేశ్వర - మహబూబ్‌నగర్

SUPER HIT నేడే చూడండి



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

శాంతి 70ఎంఎం ఎ/సి - నారాయణగూడ
11.00,2.15,6.00,9.15

అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30 | భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 11.30,6.30
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30 | జ్యోతి 70 - ఆర్.సి.పురం 11.00,2.15,6.00,9.15 | రాజ్యలక్ష్మి 70 - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15

AMB ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 9.50,1.00,7.10,10.40


ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.00,7.40,10.45

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.00,12.05,8.00	INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 11.45,3.20,6.55,10.30	సినిమాస్ - బాలానగర్ 10.15,4.10,7.35,11.00
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 12.50,7.40	INOX ఆలోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.35,3.10,6.45,10.20	సినిమాస్ - చందానగర్ 10.15,4.10,7.35,11.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,11.45,1.10,4.05,7.35,11.05	మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.20,1.10,4.15,11.05	సినీటౌన్ - మియాపూర్ 10.10,4.20,10.50
PVR ప్రెస్టీజ్‌మాల్ - గచ్చిబౌలి 10.05,1.35,7.40,11.10	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.25,4.30,7.40	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 11.35,3.10,6.45,10.20	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.20,1.30,7.35,10.50	మూవీమ్యాక్స్ - మౌలాలి 9.45,1.00,4.25,8.00,11.15
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 11.25,3.00,6.35,10.10	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.30,1.05,4.50,8.00,11.10	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.10,1.30,4.35,7.40,10.45
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 11.15,2.50,6.25,10.00		అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.15,1.15,7.35,10.55

వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 11.30,6.00
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.30,9.30
SVC శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 11.15,6.15
అంజలి 70 - సికింద్రాబాద్ 11.15,2.15,6.15,9.15
విజేత 70ఎంఎం - బోరబండ 11.00,2.00,6.00,9.00
తాళ్లూరి ఎ/సి - ఇసిఐఎల్ 1.15,2.15,6.15,9.15
సెన్సేషన్ సస్పెన్స్ - ఖైరతాబాద్ 6.00pm
సంపూర్ణ 70 - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
అలంకార్ 70 - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
రంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.45
శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి క.మం. ఎ/సి - అల్వాల్ 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ 70ఎంఎం - ఆలియాబాద్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ కాంప్లెక్స్ - కాటేదాన్ 11.00,6.00
వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
శెట్టి సినిమాస్ - చౌదరిగూడ 11.00,2.00,6.00,9.00

GLOBAL CINEMAS RELEASE

ఈనెల 08న బ్రహ్మాండమైన విడుదల





సప్తగిరి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00

AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 4.05pm

PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 7.25,10.50	INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 12.15,3.40,7.05
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 11.00pm	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,11.15
PVR గలేరియా - పంజాగుట్ట 7.25,10.50	సినీస్క్వేర్ - ఉప్పల్ 4.40,7.40
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 7.50pm	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.30,7.25
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 4.25pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 7.40pm
PVR పివిఆర్ - ముషీరాబాద్ 10.45pm	సినిమాస్ - చందానగర్ 1.35pm
PVR ప్రెస్టీజ్‌మాల్ - గచ్చిబౌలి 4.15pm	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 1.00pm
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 9.50,7.45	లక్ష్మీకళ - మూసాపేట్ 2.40pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 1.25pm	మూవీమ్యాక్స్ - మౌలాలి 10.00,4.00

GLOBAL CINEMAS RELEASE

UNANIMOUS DIWALI BLOCKBUSTER



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.15

SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00	SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30	SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.00,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	విశ్వనాథ్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.15,12.00,2.45,5.30,8.10,11.00	INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 9.00,10.00,1.15,4.30,7.45,10.30,11.00	సినిమాస్ - బాలానగర్ 10.00,1.10,4.20,7.30,10.40
AMB ఎ.ఎం.బి - గచ్చిబౌలి 10.05,1.05,4.10,7.15,7.30,10.20	INOX ఆలోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 9.50,1.05,4.20,7.35,10.50	సినిమాస్ - చందానగర్ 10.00,1.10,4.20,7.30,10.40
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 9.30,12.45,4.00,7.15,10.30	మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.00,1.15,4.30,7.45,11.00	సినీటౌన్ - మియాపూర్ 10.00,1.10,7.50,11.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 9.30,10.15,12.45,4.00,7.15,7.55,10.30,11.15	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.00,1.15,4.30,7.45,11.00	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.00,1.10,7.50,11.00
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 9.45,7.45,11.00	మంత్రామాల్ - అత్తాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.30,1.25,4.45,7.45,10.45

ఈనెల 08న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెడ్ ఎ/సి - మూసాపేట్

SUCHIN CINEMAS LLP thro NTR Cinemas

ఈనెల 08న బ్రహ్మాండమైన విడుదల




PARAM JYOTHI FILMS



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ

GLOBAL CINEMAS RELEASE

DIWALI BLOCKBUSTER నేడే చూడండి



సంధ్య 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి	రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్	తాళ్లూరి కాంప్లెక్స్ - ఇసిఐఎల్
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి	విమల్ 70 - బాలానగర్	సాయిపూజ 70 - సూరారం
		లక్ష్మి 70ఎంఎం - శంషాబాద్

GEETHA FILM DISTRIBUTORS

ఈనెల 08న బ్రహ్మాండమైన విడుదల



ఈనెల 08న బ్రహ్మాండమైన విడుదల



ANWIKA ARTS - 9246547212

ఈనెల 08న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెడ్ ఎ/సి - మూసాపేట్

ONE MEDIA thro GANESH BHARI 9296509333

ఈనెల 08న బ్రహ్మాండమైన విడుదల



నిర్మాణ రంగం కుదేలు

భారీగా తగ్గిన సిమెంట్, స్టీల్ ధరలు ● అమ్మకాలపై కంపెనీల ఆఫర్లు
మార్కెట్‌లోకి కొత్తగా 25కిలోల సిమెంట్ బ్యాగ్‌లు

తాండూరు, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): రియల్ ఎస్టేట్ రంగం కుప్పకూలడం, కాంట్రాక్టర్లకు బిల్లులు రాక అభివృద్ధి పనులు నిలిచిపోవడం, హైడ్రా ప్రభావం, భవన, డ్రైయిన్లు, సీసీ రోడ్ల నిర్మాణాలు తగ్గిపోయి సిమెంట్, స్టీల్ అమ్మకాలు క్షీణించి ధరలు తగ్గాయి. సాధారణంగా అమ్మే 50కిలోల సిమెంట్ బ్యాగ్‌లు, అలాగే కంపెనీలు కొత్తగా 25కిలోల బ్యాగ్‌లను సైతం ప్యాక్‌చేసి అమ్ముతూ ఆఫర్లు పెడుతున్నాయి. స్టీల్ ధరా తగ్గింది. భవన నిర్మాణాలు జరుగుతున్న ప్రదేశాలకు డీలర్లు వెళ్లి తమ కంపెనీ సిమెంట్‌ను కొనాలని, ఉద్దెర కూడా ఇస్తామంటూ నిర్మాణదారులను బతిమాలుతున్నారు. చిన్న డీలర్లు సిమెంట్ షాపులనే మూసే పరిస్థితి ఏర్పడింది. అల్ట్రాటెక్ సిమెంట్ మొన్నటి వరకూ 50కిలోల బ్యాగ్ రూ.360 ఉండగా ప్రస్తుతం దాని ధర రూ.320కి తగ్గింది. ప్రభుత్వ రంగ సీసీఐ సిమెంట్ ధర రూ.310 నుంచి రూ.280 తగ్గింది. భారతీ సిమెంట్ రూ.320 ఉండగా రూ.280కి అమ్ముతున్నారు. రామ్‌కో రేటు రూ.360 నుంచి రూ.320 పడిపోయింది. అంబూజా సిమెంట్ రూ.320 ఉండగా రూ.280కి విక్రయిస్తున్నారు. కొన్ని కంపెనీలు 25కిలోల బ్యాగ్‌ను రూ.150కి చొప్పున అమ్ముతున్నాయి. ఇక స్టీల్ టన్ను ధర కొన్ని రోజుల క్రితం వరకు రూ.65వేలు ఉండగా ఇప్పుడు రూ.53వేలకు పడిపోయింది. సీసీ రోడ్ల బిల్లులు రాక కాంట్రాక్టర్లు కొత్త పనులు చేయడం లేదు. దీంతో సిమెంట్, స్టీలు అమ్మకాలు భారీగా పడిపోయాయి.

సిమెంట్ అమ్మకాలకు ఆఫర్లు

సిమెంట్ అమ్మకాలకు వివిధ కంపెనీలు ఆఫర్లు పెట్టాయి. 100 బస్తాలు కొన్నవారికి రామ్‌కో కంపెనీ ఒక ప్లాస్టిక్ చైర్ ఇస్తానంటోంది. భారతీ సిమెంట్ కంపెనీ కొనుగోలుదారులకు లక్కీ లాటరీ నిర్వహిస్తోంది. సీసీఐ 2,500 బస్తాలు కొన్నవారికి ఒక్కో బస్తాపై రూ.5 తగ్గింపునిస్తోంది. అలాగే అల్ట్రాటెక్ కంపెనీ తమ ఉత్పత్తిపై మేస్త్రీలకు అవగాహనకల్పిస్తూ గిఫ్టులు అందజేస్తోంది.

ఐదేళ్ల తర్వాత మరోసారి సంక్షోభం



మార్కెట్‌లో భవన నిర్మాణాలు బాగా తగ్గిపోయాయి. ఐదేళ్ల క్రితం ఇలాంటి సంక్షోభమే తలెత్తింది. చేసిన పనులకు కాంట్రాక్టర్లకు బిల్లులు రాక కొత్త పనులు చేయడం లేదు. దీంతో కంపెనీలు సిమెంట్ ధరలను భారీగా తగ్గించాయి. అమ్మకాలకు ఆఫర్లు పెట్టినా సిమెంట్ సేల్స్ పెరగడం లేదు.

- రవికుమార్, సిమెంట్ డీలర్, తాండూరు



కొత్తగా 25కిలోల సిమెంట్ బస్తా

సాధారణంగా ఇప్పటి వరకు సిమెంట్ బ్యాగులను 50కిలోల పరిమాణంలో ఉండే బస్తాలే అమ్మేవారు. ప్రజల అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని ఇప్పుడు కంపెనీలు 25కిలోల బ్యాగ్‌ను సైతం మార్కెట్‌లోకి విడుదల చేశాయి. తక్కువ మొత్తంలో సిమెంట్ అవసరం ఉన్న వారికి అనుకూలంగా ప్యాకింగ్ చేస్తున్నాయి. కాగా వీటి అమ్మకాలపైనా కంపెనీలు ఆఫర్లు ప్రకటించాయి.



దడ పుట్టిస్తున్న కుక్కలు

- రోడ్లపై గుంపులుగా సంచారం
- ఒంటరిగా వెళ్లేవారిపై తరచూ దాడులు
- భయకంపితుల్ని చేస్తున్న వైనం

బొంరాస్‌పేట్, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో వీధి కుక్కల సంచారం ప్రజలకు ఇబ్బందిగా మారింది. బొంరాస్‌పేట్ మండల కేంద్రంతో పాటు మండల పరిధి గ్రామాల్లో కుక్కల బెడద రోజురోజుకూ తీవ్రమవుతోంది. రాత్రి, పగలూ తేడా లేకుండా చిన్నారులు, వృద్ధులపై కుక్కలు దాడిచేస్తున్నాయి. ఒంటరిగా చిన్నారులు కన్పిస్తే చాలు.. కుక్కలు వారి వెంటపడి కరుస్తున్నాయి. వృద్ధులను సైతం చుట్టుముట్టి భయకంపితులను చేస్తున్నాయి. కొట్టాల్లో కట్టేసిన పశువులకు, మందల్లో ఉన్న గొర్లు, మేకలకు కూడా కుక్కలతో ప్రమాదం పొంచి ఉంది. ఇప్పటికే చాలా సార్లు మేకలు, గొర్లను కుక్కలకు కరిచి చంపాయి కూడా! వీధి కుక్కల స్వైర విహారంతో రాత్రిపూట బయటకు రావాలంటేనే జనం జంకుతున్నారు. రోడ్లపై ఉంటున్న కుక్కల గుంపులతో జనం బెంబేలెత్తుతున్నారు. ఇప్పటికైనా పంచాయతీల అధికారులు స్పందించి వీధి కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.

ఘనంగా గ్యార్వీ వేడుకలు



గ్యార్వీ వేడుకల్లో సయ్యద్ ఖలీల్, నాయకులు

ఆమనగల్లు, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): ఆమనగల్లులో గ్యార్వీ షరీఫ్ వేడుకలను ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మౌలాలి పహాడ్ దర్గా సమీపంలోని గౌసేపాక్ చిల్లా వద్ద నిర్వహించిన వేడుకల్లో ముస్లింలు, మతపెద్దలు పాల్గొన్నారు. కార్యక్రమానికి మత గురువు హజ్రత్ సయ్యద్ జహీరుద్దీన్‌షా ఖాద్రీ హాజరయ్యారు. ముస్లింలు గ్యార్వీ షరీఫ్ జెండాతో వీధుల్లో తిరుగుతూ నినాదాలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. నాయకుడు ఖలీల్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో మదర్సా దారుల్ ఉలుం అన్వరే ముస్తఫా ప్రిన్సిపాల్ మౌలానా అబ్దుల్ కరీం, మజీద్ అధ్యక్షుడు గౌస్ మొయినుద్దీన్, సిరాజ్, హబీబ్, అఫ్రీది, ఫర్దీన్, ఇర్ఫాన్, మహబూబ్, అహ్మద్, అక్బర్, ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ కుమార్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పానాదంతా బురదే!

- ఎక్మాయిలో పొలాలకు వెళ్లేందుకు రైతుల ఇక్కట్లు
- ఉపాధి హామీలో రోడ్డేయించాలని వేడుకోలు



బురదమయంగా ఉన్న పానాది

బషీరాబాద్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): మండల పరిధి ఎక్మాయి శివారులో రైతులు పొలాలకు వెళ్లే పానాది మొత్తం నీరుచేరి బురదగా మారడంతో అన్నదాతలు, గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ పానాదిలో వానాకాలం అంతా, ఇతర కాలాల్లోనూ నిత్యం నీరు నిలిచి నడిచేందుకు సైతం వీలు లేకుండా ఉంది. పొలాలకు వెళ్లేందుకు, పంట ఉత్పత్తులను ఇళ్లకు చేర్చేందుకు రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు ఈ పానాది ఇరువైపులా ఉన్న రైతులు పానాది జాగాను కబ్జా చేయడంతో దాని వెడల్పు తగ్గి కుచించుకుపోయింది. ఎడ్లబండ్లు కూడా పొలాలకు వెళ్లలేని పరిస్థితి ఉందని రైతులు వాపోతున్నారు. ఈ పానాది నుంచే 50 మంది వరకు రైతుల పొలాలున్నాయి. వాటిల్లో పనిచేసేందుకు కూలీలు సైతం వెళ్లలేని పరిస్థితి ఉంది. ఇటువైపు ఉన్న పొలాల్లోకి పనికి పిలిచినా కూలీలు రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి హామీ పథకంలోనైనా పానాదిలో 12ఫీట్ల వెడల్పుతో మట్టిరోడ్డు వేయించాలని రైతులు కోరుతున్నారు.

మూడో రోజూ కొనసాగిన రిలే నిరాహార దీక్ష



రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న జేఏసీ నాయకులు

తలకొండపల్లి, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): గట్టిప్పలపల్లిని మండలంగా ప్రకటించాలని గ్రామస్తులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష ఆదివారం మూడో రోజుకు చేరుకుంది. దీక్షకు మద్దతుగా గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజా సంఘాల నేతలు, మహిళలు ర్యాలీ నిర్వహించారు. ఆదివారం దీక్షలో జేఏసీ చైర్మన్ ముకురాల అశోక్‌గౌడ్, వైస్ చైర్మన్ ఏదుల శరత్‌చంద్ర, నాయకులు ఆంజనేయులు, మసున వెంకటయ్య, రమేశ్, నాగయ్యగౌడ్, నర్సింహగౌడ్, చంద్రయ్య, జంగయ్య, ఈదమయ్య, వెంకటయ్య, జంగయ్య, రామకృష్ణ, జంగిలి, కృష్ణాజీ, బాలయ్య, లక్ష్మణ్‌నాయక్, శివాజీ, గోవింద్, పరశురామ్ తదితరులు కూర్చున్నారు.

ప్లాస్టిక్ కవర్ల వాడకం హానికరం



ప్రొద్దటూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు

శంకర్‌పల్లి, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ కవర్లు వాడకం పర్యావరణానికి హానికరమని జెండర్ టాస్ కమిటీ సభ్యులు తెలిపారు. ఆదివారం శంకర్‌పల్లి మండల పరిధిలోని ప్రొద్దటూర్ గ్రామంలో ఎంవీ ఫౌండేషన్ సభ్యురాలు నాగమణి, ఎమ్మెస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు భానుప్రసాద్ జెండర్ టాస్ కమిటీ సభ్యులు నాని తదితరులు ప్లాస్టిక్ వాడకం వల్ల దుష్ఫలితాల గురించి వివరించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్లాస్టిక్ కవర్లకు బదులు గోనే సంచులు ఉపయోగించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ ఏనుగు లక్ష్మి, నాయకులు మల్లేశం, భాగ్యమ్మ, సతీష్, శిరీష, మానస, నందిని, రేఖ, చందన, కార్తీక్, రాధ, మధుప్రియ, జశ్వంత్, పవన్, సిద్ధు, రోహిత్, సంజన ఉన్నారు.

కోర్టు ఉత్తమ కానిస్టేబుల్‌గా అవినాష్‌కుమార్



అవార్డు అందుకుంటున్న కానిస్టేబుల్

తలకొండపల్లి, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : తలకొండపల్లి పోలీస్ స్టేషన్‌కు చెందిన అవినాష్‌కుమార్ 2024సంవత్సరానికి గాను కోర్టు ఉత్తమ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. ఈ మేరకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్‌మహంతి చేతుల మీదుగా కానిస్టేబుల్ ప్రశంసాపత్రం, అవార్డు అందుకున్నారు. 2011బ్యాచ్‌కు చెందిన అవినాష్ మూడేళ్లుగా తలకొండపల్లి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్నాడు. పోలీస్ స్టేషన్‌లో నమోదైన రెండు హత్య కేసుల్లో వరకట్న హత్య కేసులో నిందితులకు జీవితకాల శిక్ష పడేలా కృషి చేసిన అవినాష్‌కుమార్ సేవలను గుర్తించి కమిషనర్ అవార్డు అందజేశారు. అదేవిధంగా సైబరాబాద్ కమిషనరేట్‌లో పలు కేసుల్లో నిందితులకు శిక్ష పడేలా చేయడంలో ఈ ఏడాది తలకొండపల్లి పోలీస్ స్టేసన్ ప్రథమ స్థానంలో నిలిచిందని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా అవినాష్‌కుమార్‌ను ఆమనగల్లు సీఐ ప్రమోద్‌కుమార్, ఎస్సై శ్రీకాంత్, సిబ్బంది అభినందించారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఏడీఈ అశోక్

శామీర్‌పేట, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): విద్యుత్ సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు శామీర్‌పేట ఏడీఈ అశోక్ అన్నారు. మండలంలోని ఏఈడీ కార్యాలయంలో ఆదివారం విద్యుత్ వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఈ అశోక్‌రావు మాట్లాడుతూ.. విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరాకు, సమస్యల సత్వర పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. బాబాగూడలో మూలమలుపు వద్ద ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించేం దుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట ఏఈ రాఘవేందర్‌రావు, అలియాబాద్ ఏఈ వెంకటనారాయణ, సబ్‌డివిజన్ అధికారులు శ్రీధర్, దినకర్ పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనాలివ్వాలి



కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న కార్మికులు

దౌల్తాబాద్, నవంబరు 3(ఆంధ్రజ్యోతి):గ్రామ పంచాయతీల కార్మికులకు ప్రభుత్వం కనీస వేతనాలివ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య డిమాండ్ చేశారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఆదివారం పంచాయతీ కార్మికులతో నిరసన వ్యక్తం చేశారు. కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి నెలనెలా వేతనాలిచ్చి పింఛన్ సౌకర్యం కల్పించాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం నెలకొల్పేందుకు పంచాయతీ కార్మికులు రోజూ ఎంతో శ్రమిస్తున్నారన్నారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల కార్మికులు సాయిలు, రాములు, సుమిత్ర, నారాయణ, దస్తప్ప, ఆశాలత, వీరప్ప, అనంతయ్య, నాగమ్మ పాల్గొన్నారు.

కొనసాగుతున్న తిరునక్షత్ర మహోత్సవాలు



చినజీయర్‌స్వామితో అహోబిల జీయర్‌స్వామి, దేవనాథజీయర్‌స్వామి

శంషాబాద్ రూరల్, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): ముచ్చింతల్ సమతామూర్తి స్ఫూర్తి కేంద్రంలో తిరునక్షత్ర మహోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మూడో రోజు ఆదివారం చినజీయర్‌స్వామి ఆధ్వర్యంలో పూజలు, ఇష్టాగోష్ఠి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు, మంగళాశాసనాలు అందజేశారు. హిందుస్థానీ సంగీత విభావరి నిర్వహించారు. కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు పాల్గొన్నారు. ఆయన చినజీయర్‌స్వామి ఆశీస్సులు పొందారు. ఈ నెల 5న ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు. అహోబిల జీయర్‌స్వామి, దేవనాథ జీయర్ స్వామి, మై హోమ్ గ్రూప్ అధినేత రామేశ్వర్‌రావు పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న సంఘాల, సంస్థల నాయకులు

అంబేడ్కర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

ఘట్‌కేసర్, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): భారత రత్న అంబేడ్కర్‌ను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ఏ.రహమాన్ అన్నారు. ఘట్‌కేసర్‌లో ప్రబుద్ధ భారత్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన అంబేడ్కర్‌కు నివాళి కార్యక్రమంలో భాగంగా ఎదులాబాద్ చౌరస్తాలోని అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఉన్నత చదువుతోనే మనుషులు ప్రగతి సాధిస్తారని, ప్రతీ ఒక్కరు తప్పక చదువుకోవాలన్నారు. అలాగే ఓటు హక్కును వినియోగించుకొని ఉత్తమ ప్రజాప్రతినిధులను ఎన్నుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అరుణ్‌కుమార్, దాసు, నర్సింగరావు, రాందాస్, నారాయణ, శ్రీనివాస్, సత్యం, రాజేష్, వెంకటేశ్వర్‌రావు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రికెట్ జట్టుకు ఎంపికైన విద్యార్థినికి సన్మానం



భవిష్యరెడ్డిని సన్మానిస్తున్న రెడ్డి సంఘం ప్రతినిధులు

తాండూరు రూరల్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): తాండూరు పట్టణానికి చెందిన విద్యార్థిని రాష్ట్రస్థాయి క్రికెట్ జట్టుకు ఎంపికైంది. పట్టణంలోని మల్‌రెడ్డిపల్లికి చెందిన అటవీ శాఖలో ఇందూర్ సెక్షన్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న మమత, కరుణాకర్‌రెడ్డిల కుమార్తె భవిష్యరెడ్డి రాష్ట్రస్థాయి క్రికెట్ జట్టుకు ఎంపికైంది. ఈ సందర్భంగా రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని లెజెండ్ అకాడమిలో భవిష్యరెడ్డి, కోచ్ బృందాన్ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం ప్రతినిధులు బాలకృష్ణారెడ్డి, పి.రాంరెడ్డి, పి.లక్ష్మీకాంత్‌రెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, నర్సింహారెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, యాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్లకార్డులు ప్రదర్శిస్తున్న గురుకుల పాఠశాల విద్యార్థులు

సీఎం నిర్ణయం హర్షణీయం

పరిగి రూరల్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): గురుకులాల సంక్షేమం, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సీఎం రేవంత్‌రెడ్డి మెస్, కాస్మొటిక్స్ చార్జీలు పెంచడం హర్షణీయమని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల ప్రాంతీయ సమన్వయకర్త కె.సుధాకర్ అన్నారు. పరిగి గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి శరత్‌కుమార్, గిరిజన సంక్షేమ గురుకుల కార్యదర్శి సీతాలక్ష్మీలకు ధన్యవాదాలు తెలుపుతూ ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజకీయాలు అశాశ్వతం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి

పరిగి రూరల్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): రాజకీయాలు అశాశ్వతమని బీజేపీ ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి అన్నారు. పరిగిలో ఆదివారం హిందూ ధార్మిక సమితి ఆధ్వర్యంలో కార్తీక మాస దీపోత్సవ సత్సంగం నిర్వహించారు. జాతీయ సాహిత్య పరిషత్తు రాష్ట్ర అధ్యక్షుడు, ప్రముఖ ఆధ్యాత్మిక వక్త డాక్టర్ భాస్కర్ యోగి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై శివ పూజలో దీపారాధన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతీయ జీవన విధానంలోని మూలాలు చాలా గొప్పవన్నారు. కుల వ్యవస్థ పట్ల వ్యత్యాసాలను వీడి మనమంతా ఐకమత్యంతో మెలగాలని సూచించారు. అనంతరం కార్తీక వన భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొకట్ మాధవరెడ్డి, సిద్ధాంతి పార్థసారథి, కరణం ప్రహ్లాద్‌రావు, మిట్ట పరమేశ్వర్‌రెడ్డి, శివరాజు, కేపీ రాజు, వడ్ల నందు, వెంకటయ్యగౌడ్, పెంటయ్యగుప్తా, రాముయాదవ్, బాలక్రిష్టారెడ్డి, విశ్వహిందూ పరిషత్, ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కార్తీక మాస విశిష్టతపై విద్యార్థులకు బోధన



విద్యార్థులకు సందేశమిస్తున్న రమేష్

తాండూరు, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): నెల రోజుల కార్తీక మాస విశిష్టతపై బాలగోకులం వికారాబాద్ జిల్లా కార్యవాహక్ రమేష్ విద్యార్థులకు వివరించారు. తాండూరులోని భవానీనగర్‌లోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం నిర్వహించిన బాలగోకులం కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. విద్యార్థులు చదువుతో పాటు పండుగల విశిష్టతలను కూడా తెలుసుకోవాలన్నారు. ఆధ్యాత్మిక అంశాలను వివరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శివకుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

డీ హబ్‌కు జబ్బు!

(5వ పేజీ తరువాయి)

యూపీహెచ్‌సీ ఉన్నాయి. యాలాల పీహెచ్‌సీ, తాండూరు, వికారాబాద్, కొడంగల్‌లోని బస్తీదవఖానాలు ఈ హబ్ పరిధిలో ఉన్నాయి. రెండు జిల్లాల్లో 40 ప్రభుత్వ ఆసుపత్రులను ఈ ల్యాబ్‌కు అనుసంధానం చేశారు.

57 రకాల పరీక్షలు..

ఈ సెంటర్‌లో ఒకేసారి రక్త, మూత్ర, అవయవ పనితీరు, థైరాయిడ్, లివర్, కిడ్నీ పనితీరు, కొలెస్ట్రాల్, చికున్‌గున్యా, మలేరియా, డెంగీ, టైఫాయిడ్, క్యాల్షియం, సిరమ్ క్రియటినైన్, డీహెచ్‌డీఎల్, ఎలక్టరేట్స్, హెచ్‌బీఎస్‌హెచ్‌జీ వంటి 57 రకాల పరీక్షలు చేస్తారు. వీటితో పాటు ఖర్చుతో కూడుకున్న టీ స్కాన్, 2డీ ఈకో, అల్ట్రా సౌండ్, మ్యామోగ్రఫీ లాంటి స్కానింగ్ పరీక్షలు కూడా నిర్వహిస్తారు. ప్రభుత్వ ఆసుపత్రుల నుంచి నమూనాలను జిల్లా కేంద్రాలోకి డయాగ్నస్టిక్ సెంటర్‌కు చేరవేసేందుకు ప్రత్యేక వాహన వ్యవస్థను ఏర్పాటు చేశారు. జిల్లాలో దూరాన్ని బట్టి ఒకటి, రెండు లేదా మూడు రూట్లుగా విభజించారు. ప్రతీ రోజు జిల్లా కేంద్రం నుంచి బయల్దేరి పీహెచ్‌సీలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల నుంచి నమూనాలను ఐస్ బాక్స్‌లో పెట్టుకొని తిరిగి మధ్యాహ్నం వరకు ల్యాబ్‌కు చేరుకుంటారు. ఆన్‌లైన్‌లో రోగి పేరు, బార్‌కోడ్, వివరాలు నమోదు చేస్తారు. ఆ నమూనాలను జిల్లా కేంద్రంలోని తెలంగాణ డయాగ్నస్టిక్ కేంద్రానికి చేరుస్తారు. అన్ని ఆసుపత్రుల నుంచి తీసుకు వచ్చిన నమూనాలను పరీక్ష చేసి నివేదికలను ఆన్‌లైన్‌లో పొందుపర్చుతారు. ఫలితాలను ఆయా పీహెచ్‌సీలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో ప్రింట్ తీసి రోగికి అందజేస్తారు.

ప్రయోజనం శూన్యం

రెండేళ్ల క్రితం ఈ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకు వచ్చినా ప్రయోజనం లేకుండా పోయింది. 15 రోజుల నుంచి ఆన్‌లైన్‌లో నివేదికలు రావడం లేదు. రక్త నమూనాలు ఇచ్చిన రోగులంతా రోజు టెస్ట్ రిపోర్ట్ కోసం ఎదురు చూడాల్సి వస్తుంది. ఇక లాభం లేదని కొందరు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. డబ్బు లేని నిరుపేదలకు మాత్రం అవస్థలు తప్పడం లేదు. తెలంగాణ డయోగ్నస్టిక్ సెంటర్ లేక ముందు స్థానికంగా ప్రభుత్వ ఆసుపత్రిలోనే కొన్ని రకాల పరీక్షలు జరిగేవంటున్నారు.


15రోజులుగా నిలిచిన సేవలు

వికారాబాద్‌లోని తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్‌లో యంత్రాలు పాడవడంతో 15 రోజుల నుంచి టెస్టులు నిలిచిపోయాయి. అక్టోబరు 15 నుంచి 19 వరకు తీసుకున్న రక్త నమూనాలకు సంబంధించి రిపోర్టులు ఇప్పటి వరకు రాలేదు. యంత్రాలు పనిచేయకపోవడంతో రక్తనమూనాలు తీసుకోవద్దని 40 ప్రభుత్వ ఆస్పత్రుల ల్యాబ్ టెక్నీషియన్లకు మెసేజ్‌లు పెడుతున్నారు. ఒక్కో పీహెచ్‌సీ, బస్తీ దవాఖానాల నుంచి రోజుకు 20-30 నమూనాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నుంచి రోజుకు 40-55 రక్తనమూనాలు వెళ్లేవి. డయాగ్నస్టిక్ సెంటర్‌లో యంత్రాలు పాడవడంతో వందలాది మంది రోగులు రక్త పరీక్షలకు ప్రైవేట్ సెంటర్లకు పరుగులు పెడుతున్నారు. చేవెళ్ల, వికారాబాద్, పరిగిలో డయాలసిస్ కేంద్రాలు ఉన్నాయి. మూడు షిఫ్టుల్లో రోజుకు 15 మంది ఒక్కో సెంటర్‌లో డయాలసిస్ చేయించుకుంటున్నారు. కానీ.. డయాలసిస్ చేయాలంటే.. ముందుగా సీబీపీ, ఆర్‌ఎఫ్‌టీ, ఎల్‌ఎఫ్‌టీ రక్తపరీక్షలు తప్పనిసరి. వీటికి ప్రైవేట్ డయోగ్నొస్టిక్ కేంద్రాల్లో రూ.1,500 వరకు అవుతుంది. ప్రస్తుతం తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్‌లో థైరాయిడ్ టెస్టు మినహా ఏ టెస్టు చేయడం లేదు. 15 రోజుల నుంచి రక్త నమూనాలు ఎందుకు తీసుకోవడం లేదనే విషయాన్ని వికారాబాద్‌లోని తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్ మేనేజర్ శ్రీనివాస్‌ను 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా.. యంత్రాలు రిపేర్ చేయించాని, త్వరలోనే టెస్టులు చేస్తామని చెప్పారు.



చేవెళ్లలోని డయాలసిస్ కేంద్రంలో చికిత్స పొందుతున్న రోగులు

ప్రైవేట్‌లోనే రక్త పరీక్షలు చేయిస్తున్న



నా భార్య శకుంతల డయాలసిస్ పేషెంట్. బయట మెడికల్ కాలేజీలో డయాలసిస్ చేయిస్తే రూ.2500 అవుతుంది. చేవెళ్లలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేసినప్పటి నుంచి ఇక్కడే చేయిస్తున్న. సీబీపీ, ఆర్‌ఎఫ్‌టీ, ఎల్‌ఎఫ్‌టీ పరీక్షలు చేయిస్తేనే డయాలసిస్ చేస్తామని సెంటర్ నిర్వాహకులు చెబుతున్నారు. ఈ టెస్టులు ప్రభుత్వ ఆసుపత్రిలో చేయడం లేదు. బయట చేయిస్తే రూ.1,500 ఖర్చు అవుతుంది.

- బల్వంతరెడ్డి, కందాద, చేవెళ్ల మండలం

ఆర్థిక భారం పడుతోంది



మా నాన్న శంకరయ్య డయాలసిస్ పేషెంట్. ఏడాది నుంచి చేవెళ్ల ప్రభుత్వాసుపత్రిలో డయాలసిస్ చేయిస్తున్న ఈ కేంద్రంలో గత నెలలో నిడిల్ కొరత ఉండేది. ఇప్పుడు యంత్రాలు పాడవడంతో 15 రోజుల నుంచి సీబీపీ, ఆర్‌ఎఫ్‌టీ, ఎల్‌ఎఫ్‌టీ టెస్టులు చేయడం లేదు. ప్రైవేట్‌లో డబ్బులు చెల్లించి టెస్టులు చేయిస్తున్నాం. ఆర్థిక భారం పెరిగిపోతుంది.

- నరేష్, షాబాద్ మండలం



లోకేష్‌తో దామోదర్‌రెడ్డి

నారా లోకేష్‌ను కలిసిన టీడీపీ నేత దామోదర్‌రెడ్డి

ఆదిభట్ల, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): అమెరిక పర్యటన ముగించుకొని ఆదివారం హైదరాబాద్‌కు విచ్చేసిన ఏపీ ఐటీ మంత్రి నారా లోకేష్‌ను ఇబ్రహీంపట్నం నియోజకవర్గం టీడీపీ నాయకుడు మెట్టు దామోదర్‌రెడ్డి ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించాలి



ఎమ్మెల్యేకు వినతిపత్రమిస్తున్న గ్రామస్తులు

మాడ్గుల, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని సుద్దపల్లి గ్రామంలో ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించి ఊరి బయట ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని గ్రామస్తులు కోరారు. ఈమేరకు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందచేశారు. ఈమేరకు ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించి వేరేచోట ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. మాజీ సర్పంచ్ నర్సింహ, గజ్జ సత్తయ్య గౌడ్, నాగేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభించి వదిలేశారు!

- నిరుపయోగంగా చేవెళ్ల రైతు బజార్
- మందుబాబులకు అడ్డాగా మారిన వైనం
- చోద్యం చూస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు
- పట్టించుకోని మార్కెటింగ్ శాఖ

చేవెళ్ల, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): ఉన్నతాధికారుల నిర్లక్ష్యం, ప్రజాప్రతినిధుల ఆలసత్వంతో రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన రైతుబజార్ నిరూపయోగంగా మారింది. చేవెళ్ల పట్టణ కేంద్రంలో రైతులకు, వినియోగదారుల సౌకర్యార్థం గత ప్రభుత్వం రూ.95లక్షలు వెచ్చించి రైతు బజార్(మార్కెట్) నిర్మించింది. అప్పట్లో మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, సబితారెడ్డిలతోపాటు చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య, పాలకవర్గం ఆర్భాటంగా 2020 జూన్‌లో రైతు బజార్‌ను ప్రారంభించారు. అయితే, నెలరోజుల పాటు రైతులు, వ్యాపారులు సైతం రైతుబజార్‌లో కూరగాయలు విక్రయించారు. తర్వాత మార్కెటింగ్ శాఖ అధికారుల పర్యవేక్షణ, పట్టింపు లేకపోవడంతో రైతుబజార్‌లో కూరగాయలు అమ్ముకునే రైతులు, చిల్లర వ్యాపారులు రైతుబజార్‌లో కాకుండా పట్టణ కేంద్రంలోని హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి రోడ్డుపక్కన విక్రయిస్తున్నారు. దాంతో రైతు బజార్ నిరుపయోగంగా మారింది. ప్రజాధనం వృథా పట్ల వినియోగదారులు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. రైతు బజార్ ఉపయోగంలో ఉంటే ఎంతో మంది రైతులకు ఉపాధి దొరుకుతుందని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రైతు బజార్‌ను వినియోగంలోకి తీసుకురావాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



చేవెళ్లలోని రైతు బజార్

అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా..

రైతుబజార్‌లో కూరగాయలు, ఇతరత్రా విక్రయాలు జరగకపోవడంతో ఖాళీగా ఉంటోంది. దాంతో రాత్రుల్లో అసాంఘిక కార్యక్రమాలతో పాటు మందుబాబులకు అడ్డాగా మారిందని ప్రజలు వాపోతున్నారు. మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులతోపాటు చేవెళ్ల వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ఏరోజు కూడా రైతుబజార్ వైపు కన్నెత్తి చూడకపోవడంతో పిచ్చిమొక్కలు పెరిగి పందులు, కుక్కలకు అవాసాలుగా మారింది.

దుకాణ సముదాయమూ నిరుపయోగమే!

చేవెళ్లలో ఉన్న రైతు బజార్‌తోపాటు 8 దుకాణసముదాయలను కొత్తగా నిర్మించారు. వేలం ద్వారా మార్కెటింగ్ శాఖ అధికారులు వ్యాపారులకు అప్పగించారు. అయితే, రైతు బజార్ వినియోగంలో లేకపోవడంతో ప్రజలెవరూ అటుగా రాకపోవడంతో దుకాణదారులు కూడా షాపులను తెరవడం లేదు. కేవలం ఒకటి, రెండు మాత్రమే వినియోగంలో ఉన్నాయి. మిగతా దుకాణాలన్నీ ఖాళీగా ఉన్నాయి. దాంతో ప్రతీనెల మార్కెటింగ్ శాఖకు వేల రూపాయలు వచ్చే ఆదాయం కూడా రాకుండా పోతోంది. అధికారుల తీరుతో మార్కెటింగ్ శాఖకు నష్టం వాటిల్లుతోందని పలువురు ఆరోపిస్తున్నారు.



రైతుబజార్ సమీపంలో ఖాళీగా ఉన్న దుకాణ సముదాయం

కొత్త పాలకవర్గంపై ఆశలు

చేవెళ్ల వ్యవసాయ మార్కెటింగ్ శాఖ నూతన పాలకవర్గం ఇటీవల కొలువుదీరింది. రైతు బజార్ ప్రారంభం నుంచి ముగ్గురు ఛైర్మన్లు పదవిలో కొనసాగానా రైతు బజార్‌ను మాత్రం పట్టించుకోలేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. కొత్త పాలకవర్గం ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌తోపాటు కమిటీ సభ్యులైనా రైతు బజార్‌ను వినియోగంలోకి తీసుకవస్తారో లేదో చూడాలని జోరుగా చర్చించుకుంటున్నారు.

త్వరలో వినియోగంలోకి తీసుకొస్తాం



నిరుపయోగంగా ఉన్న రైతు బజార్‌ను ఉపయోగంలోకి తీసుకవస్తాం. రైతులు కూరగాయలు నేరుగా విక్రయించుకోవడంతో పాటు వినియోగదారులకు తాజా కూరగాయలు అందించేలా ఉన్నతాధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటాం. రోడ్డు పక్కన కూరగాయలు అమ్ముతున్న వారందరూ రైతుబజార్‌లోనే విక్రయించేలా చర్యలు చేపడుతాం. నూతన పాలకవర్గం మొదటి సమావేశంలోనే తీర్మానం చేసి రైతు బజార్‌ను వాడుకలోకి తెస్తాం.

-గడ్డమీది పెంటయ్యగౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్

రైతుబజార్‌ను వాడుకలోకి తీసుకురావాలి



రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన రైతుబజార్‌ను వినియోగంలోకి తీసుకురావాలి. రైతులకు మేలు జరగడంతోపాటు వినియోగదారులకు సైతం ఉపయోగకరంగా ఉంటుంది. ఉన్నతాధికారులు, మార్కెటింగ్ పాలక వర్గం రైతు బజార్‌ను వాడుకలోకి తేస్తే మార్కెటింగ్ శాఖకు సైతం ఆదాయం వస్తుంది. ప్రజలందరికి అందుబాటులో ఉంటుంది. చాలా మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి దొరుకుతుంది.

- వడ్ల లింగాచారి, వినియోగదారుడు

క్రైం కార్నర్

చేపల వేటకు వెళ్లి అనంతలోకాలకు..

- చెరువులో మునిగి వ్యక్తి మృతి



చంద్రయ్య (ఫైల్)

నందిగామ, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): చేపల వేటకు వెళ్లిన వ్యక్తి చెరువులో మునిగి మృతిచెందిన ఘటన మండల పరిధిలోని నంగోనిగూడ శివారులో గల అక్కమ్మ చెరువులో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. మండల పరిధిలోని జంగోనిగూడకు చెందిన జంగ చంద్రయ్య(48) శనివారం సాయంత్రం చేపల పట్టేందుకు గ్రామ శివారులోని అక్కమ్మ చెరువు వద్దకు వెళ్లాడు. ఈక్రమంలో చెరువులో దిగి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి చనిపోయాడు. శనివారం రాత్రి నుంచి కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు పలుచోట్ల వెతికారు. ఆదివారం ఉదయం అక్కమ్మ చెరువులో స్థానికులకు నీటిపై శవం కనిపించడంతో గజ ఈతగాడితో మృతదేహాన్ని బయటకు తీసుకొచ్చారు. మృతదేహాన్ని షాద్‌నగర్ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య



శ్రీకాంత్ (ఫైల్)

కేశంపేట, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదివారం సాయంత్రం కేశంపేట మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఫరూక్‌నగర్ మండలం మధురాపూర్ గ్రామానికి చెందిన శ్రీకాంత్(25) భార్య మాధవితో కలిసి కేశంపేటలో ఓ అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నాడు. శ్రీకాంత్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం భార్య మాధవి కూలీ పనులకు వెళ్లిన తర్వాత శ్రీకాంత్ ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు గ్రామస్థులు తెలిపారు. భార్య సాయంత్రం కూలి పనులు ముగించుకొని ఇంటికి వచ్చి చూడగా భర్త ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని గుర్తించినట్లు తెలిపారు. అయితే, శ్రీకాంత్ ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

ఘనంగా కార్తీక భజనలు



భజనలు చేస్తున్న సభ్యులు

ఆమనగల్లు, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): ఆమనగల్లు పట్టణ సమీపంలోని శ్రీ అంతింతిరి కొండ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం కార్తీక మాసం భజన కార్యక్రమం వైభవంగా ప్రారంభించారు. భజన బృందం సభ్యులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. భజనలు, కీర్తనలు అమితంగా ఆకట్టుకున్నాయి. అంతకుముందు ఆలయంలో ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజుల నిర్వహించారు. కార్తీక మాసం ముగిసే వరకు భజనలు కొనసాగుతాయని భజన బృందం సభ్యులు పేర్కొన్నారు. కార్యక్రమంలో దుడ్డు అంజనేయులు, పరమేశ్, శీలం నారాయణ, రాజు, రవి, మల్లేశ్, వివేకానందచారి, రాములు, గోవర్దన్, అల్లాజీ, యాదయ్య, పబ్బు కృష్ణ, నాగిళ్ల యాదయ్య, శీలం వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

డీఎస్పీతోనే సమానత్వం



మహా సమ్మేళనానికి తరలిన నాయకులు

ఆమనగల్లు, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొన్నివర్గాల కోసమే పనిచేస్తున్నాయని ధర్మసమాజ్ పార్టీతోనే సమానత్వం సాధ్యమని జిల్లా కో-కన్వీనర్ వంకేశ్వరం రమేశ్ అన్నారు. సమానత్వం, పేదల శ్రేయస్సు కోసం ధర్మ సమాజ్ పార్టీ పనిచేస్తుందన్నారు. ఆమనగల్లు పట్టణంలో ఆదివారం డీఎస్పీ మొదటి సమ్మేళనం పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించారు. రమేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. పార్టీ లక్ష్యాలు, చేపడుతున్న కార్యక్రమాలను నాయకులు వివరించారు. అణగారిన పేదలైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సమస్యల పరిష్కారం కోసం ధర్మ సమాజ్ పార్టీ రాజీలేని పోరాటాలు కొనసాగిస్తుందన్నారు. ప్రభుత్వాల విధానాల మూలంగా ప్రజాస్వామ్య దేశంలో ప్రజలకు స్వేచ్ఛ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. స్వేచ్ఛ కావాలంటే ప్రజలందరూ రాజకీయ నాయకుల తీరును ఎప్పటికప్పుడు గమనిస్తూ మసలుకోవాలన్నారు. అది కేవల ధర్మ సమాజ్ పార్టీ ద్వారానే సాధ్యమన్నారు. అనంతరం పార్టీ మహా సమ్మేళనం కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు. కార్యక్రమంలో నాయకులు బలరామ్, శ్రీకాంత్, ప్రవీణ్, యాదగిరి, మహేశ్, హరికృష్ణ, హరిదేవ్, శ్రీశైలం, రాములు, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ పూర్వవైభవానికి కృషి



చేవెళ్లలో టీడీపీ సభ్యత్వాలు చేయిస్తున్న నాయకులు

చేవెళ్ల, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): చేవెళ్లలో తెలుగు దేశం పార్టీకి పూర్వ వైభం తీసుకువస్తామని టీడీపీ చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ కట్టా వెంకటేశ్‌గౌడ్ తెలిపారు. ఆదివారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో సీనియర్ నాయకులు కాసుల సుభాన్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి వెంకటేశ్‌గౌడ్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో టీడీపీని బలోపేతం చేసేందుకు సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడుతున్నామని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులు బరిలో ఉంటారని చెప్పారు. చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో నూతన కమిటీలు వేయనున్నట్లు చెప్పారు. గ్రామాల్లో టీడీపీకి బలమైన కేడర్ ఉందన్నారు. తెలంగాణల్లో పార్టీని బలోపేతం చేసేందుకు ఏపీ సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని చెప్పారు. తొందరలోనే పార్లమెంట్ స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. టీడీపీ సీనియర్ నాయకులు మల్లారెడ్డి, నాగరాజుగౌడ్, అశోక్‌గౌడ్, యాదయ్యగౌడ్, మైపాల్, అరుణ్‌కుమార్, కృష్ణయాదవ్, నరేందర్‌గౌడ్, దయానంద్‌గౌడ్, మాణిక్యం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరాలను వినియోగించుకోవాలి



చేవెళ్ల : తంగడ్‌పల్లిలో వైద్య పరీక్షల కొరకు తరలివచ్చిన గ్రామస్తులు

షాబాద్ / చేవెళ్ల, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని ఇన్‌స్పెక్టర్ కాంతారెడ్డి అన్నారు. ఆదివారం షాబాద్‌లో షాద్‌నగర్ బుగ్గారెడ్డి ఆసుపత్రి సహకారంతో ఉచిత శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పేదలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన 200 మందికి పైగా ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కాంతారెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించేందుకు కార్పొరేట్ ఆసుపత్రులు ముందుకు రావాలన్నారు. ఎస్సై నవీన్‌రెడ్డి, బుగ్గారెడ్డి ఆసుపత్రి డాక్టర్ అనురాగ్‌రెడ్డి, విజయ, వైద్య సిబ్బంది గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. అలాగే చేవెళ్ల మండల పరిధిలోని తంగడ్‌పల్లి గ్రామంలో ఆదివారం శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. గ్రామ ప్రజలకు వైద్యపరీక్షలు చేయ డంతోపాటు మందులు అందజేశారు. ఉచిత వైద్యశిబిరానికి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని సేవా సమితి సభ్యులు తెలిపారు. ఈకార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

స్ట్రీట్‌లైట్లు పంపిణీ



పటేల్‌చెర్వుతండాలో వీధిలైట్లు పంపిణీ చేస్తున్న మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి

మంచాల, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): మంచాల మండలానికి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి ఎంపీల్యాడ్స్ కింద రూ.27 లక్షల నిధులతో 756 ఎల్ఈడీ వీధిలైట్లు మంజూరైనట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత ఆరుట్ల మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. ఆదివారం పటేల్‌చెర్వుతండా గ్రామపంచాయతీకి 28 లైట్లు పంపిణీ చేసి ప్రారంభించారు. విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ నిధుల విడుదలకు కృషి చేసిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. మాజీ ఎంపీటీసీలు శ్రీనివాస్, మోహన్ నాయక్, రాజూనాయక్, ధర్మానాయక్, గుడ్డిమల్ల చంద్రయ్య, లక్ష్మానాయక్, తుల్సా, జీవ్లానాయక్, రఘునాయక్, తదతరులున్నారు.

'సదర్'ను రాష్ట్ర పండుగగా గుర్తించడం హర్షణీయం

చేవెళ్ల, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం సదర్ సమ్మేళన్‌ను రాష్ట్ర పండుగగా గుర్తించడం హర్షణీయమని చేవెళ్ల మండల కాంగ్రెస్ యువ నాయకుడు గణపురం తరుణ్ తెలిపారు. ఆదివారం ఆయన చేవెళ్లలో విలేకరులతో మాట్లాడుతూ యాదవులంతా గ్రామాల్లో సదర్‌సమ్మేళనం ఘనంగా నిర్వహించాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి యాదవులు, కురుమల తరఫున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

తలకొండపల్లి/ఆమనగల్లు, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): తలకొండపల్లి మండలం చుక్కాపూర్‌నకు చెందిన జంగమ్మ అనారోగ్యంతో మృతిచెందింది. ఆదివారం మృతదేహాన్ని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి రూ.3వేలు సమకూర్చగా స్థానిక మాజీ ఎంపీటీసీ యాదయ్య అందజేశారు. మాజీ సర్పంచ్ కిష్టమ్మ రూ.వెయ్యి అందించారు. ఆమనగల్లు మండలం శెట్టిపల్లికి చెందిన చిక్కుడు బుచ్చయ్య ఇటీవల మృతి చెందాడు. మాజీ సర్పంచ్ సత్యం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. యాదయ్య, నర్సింహ్మా, లక్ష్మణ్, తదితరులు ఉన్నారు.

24 గంటల కరెంటుపై అపోహలొద్దు

- విద్యుత్ వినియోగదారుల సదస్సులో రాజేంద్రనగర్ ఎస్ఈ శ్రీరామ్మోహన్

కొత్తూరు, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం మారిందన్న ఉద్దేశంతో 24 గంటల విద్యుత్తు సరఫరాపై అపోహలు వద్దని విద్యుత్తు శాఖ రాజేంద్రనగర్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీరామ్మోహన్ తెలిపారు. వచ్చే ఏడాది జనవరి 24వరకు విద్యుత్ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని చెప్పారు. ఈ మేరకు ఆదివారం కొత్తూరు మండల కేంద్రంలో అడిషనల్ డివిజనల్ ఇంజనీర్ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శ్రీరామ్మోహన్ మాట్లాడుతూ విద్యుత్తు సరఫరాకు సంబంధించి ఎలాంటి సమస్యలు వచ్చినా పరిష్కరించే బాధ్యత తమదన్నారు. ఇదివరకే విద్యుత్ విషయంలో ఎన్నో సమస్యలను పరిష్కరించామని, వినియోగదారులకు ఇంకా ఎలాంటి సమస్యలు తలెత్తకూడదన్న ఉద్దేశంతోనే వినియోగదారుల సదస్సులను నిర్వహించి వారినుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరిస్తున్నామని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు వ్యవసాయానికి 9 గంటలు మాత్రమే విద్యుత్ సరఫరా ఉండేదన్నారు. కానీ ఇప్పుడు 24గంటల పాటు విద్యుత్తు సరఫరా జరుగుతున్నదని వివరించారు. అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యుత్ కోతలు మొదలయ్యాయన్న ప్రచారం జరుగుతుందని, కానీ అలాంటి పరిస్థితి ఏమీలేదని చెప్పారు. సమస్యల పరిష్కారం కోసం వినియోగదారులు విద్యుత్ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఆన్‌లైన్ ద్వారా సమస్యలను సేకరించి ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని ఆయన చెప్పారు. సదస్సులో కొత్తూరు, నందిగామ ఏఈలు రమేష్ గౌడ్, ఎం శ్రీధర్‌తో పాటు నాయకులు వీరమోని దేవేందర్ ముదిరాజ్, బండోనిగూడ శ్రావణ్, వి.నర్సింహ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



కొత్తూర్ : ఎస్ఈకి వినతిపత్రం ఇస్తున్న వినియోగదారులు



షాద్‌నగర్ : వినతిపత్రం స్వీకరిస్తున్న ఏడీఈ సత్యనారాయణ

విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరిస్తాం

షాద్‌నగర్ : విద్యుత్తు సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరిస్తామని షాద్‌నగర్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ సత్యనారాయణ తెలిపారు. పట్టణంలోని విద్యుత్తు కార్యాలయంలో నిర్వహించిన విద్యుత్తు వినియోగదారుల సదస్సులో పాల్గొని మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును అందించడమే లక్ష్యమన్నారు. విద్యుత్తు సరఫరాలో ఉన్న లోపాలను సరిదిద్ది నిరంతర సరఫరా చేపడుతున్నామన్నారు. సదస్సులో షాద్‌నగర్ టౌన్ ఏఈ వినోద్, షాద్‌నగర్ రూరల్ ఏఈ షణ్ముగరెడ్డి, ఏవో సుమన్ దేవ్‌తో పాటు సిబ్బంది, వినియోదారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ఆమనగల్లు : విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఏడీఈ బాలకృష్ణ అన్నారు. ఆదివారం పట్టణంలో విద్యుత్ వినియోగదారుల సదస్సు నిర్వహించారు. కందుకూరు సబ్ డివిజన్ డీఈ గోపాలకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమనగల్లు ఏడీఏ పరిధిలోని తలకొండపల్లి, మాడ్గుల, ఆమనగల్లు, కడ్తాల మండలాల పరిధిలోని గృహ, వ్యాపార, పరిశ్రమ, వ్యవసాయ వినియోగదారులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించారు. ఏఈలు లక్ష్మణ్‌నాయక్, నరేందర్, శ్రీనివాసరావు, శంకర్ తదితరులు ఉన్నారు.

అధికారుల సేవలను వినియోగించుకోవాలి

చేవెళ్ల : వినియోగదారులు విద్యుత్ అధికారుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల విద్యుత్ ఏడీఈ కె.రాజేశ్‌బాబు తెలిపారు. పట్టణ కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో విద్యుత్ వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు. వినియోగదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజలు విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలని సూచించారు. సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించి సంస్థకు సహకరించాలని కోరారు. సమావేశంలో ఏఈలు రాజేందర్, కోటేశ్వర్‌రావు, అధికారులు, సిబ్బంది తదితరులున్నారు.



చేవెళ్ల : ఫిర్యాదులు స్వీకరిస్తున్న అధికారులు



ఆమనగల్లు : ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఏడీఈ బాలకృష్ణ

ధ్యానంతో మానసిక ప్రశాంతత



ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు మొక్కను బహూకరిస్తున్న బ్రహ్మకుమారి

శంషాబాద్ రూరల్, నవంబరు 3(ఆంధ్రజ్యోతి) : మానసిక ప్రశాంతతకు ప్రతీఒక్కరు ధ్యానం చేయాలని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. ఆదివారం బ్రహ్మకుమారి మెడిటేషన్ సెంటర్ ప్రథమ వార్షికోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. నేడు ఉరుకులు, పరుగుల జీవితంలో మనిషి తన ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవడం లేదని చెప్పారు. ఎంత సంపదన ఉన్నా ఆరోగ్యం బాగోలేకపోతే జీవితం వృథా అని చెప్పారు. అందుకోసమే ప్రతీఒక్కరు ఆరోగ్యం కోసం కొంత సమయం కేటాయించాలని కోరారు. అంతకుముందు ఆయన శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ సుష్మామహేందర్‌రెడ్డి, నార్సింగ్ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ దూడల వెంకటేష్‌గౌడ్, బ్రహ్మకుమారిస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్య పరిరక్షణకు పెద్దపీట



చెక్కులు అందజేస్తున్న విజయ్ రాథోడ్

ఆమనగల్లు, నవంబరు 3 (ఆంధ్ర జ్యోతి): ప్రజారోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కేఎస్ఆర్ యువసేన జిల్లా నాయకులు, కాంగ్రెస్ నేత విజయ్‌రాథోడ్ అన్నారు. ఆరోగ్యశ్రీలో లేని వైద్యసేవలకు, ఖర్చులు భరించలేని పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరంగా నిలుస్తుందన్నారు. ఆమనగల్లు మండలం మేడిగడ్డ తండాకు చెందిన వద్యావత్ పట్టికి రూ.15 వేలు, దేవియకు రూ.15 వేలు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరయ్యాయి. ఆదివారం మేడిగడ్డ తండాలో బాధిత కుటుంబాలకు విజయ్ రాథోడ్ చెక్కులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా పేదలకు వైద్య చికిత్సలకు రూ. 10 లక్షలు ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో నరేశ్, కౌశిక్, సంతోష్‌రమేశ్, విజయ్, పిర్యా, పాండు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

షాద్‌నగర్, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించే ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం ఛైర్మన్ వెంకట్‌రాం రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మంగళవారం ఉదయం 11గంటలకు షాద్‌నగర్‌లోని రెడ్డిసేవా భవన్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించే ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల్లో ఉన్న ఉద్యమకారులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

వైభవంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనంలో విద్యార్థులు, విశ్రాంత ఉపాధ్యాయులు

కందుకూరు, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని పులిమామిడి ఉన్నత పాఠశాలలో 2004-2005 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. గ్రామ సమీపంలో గల ఓ రిసార్టులో ఏర్పాటు చేసిన సమ్మేళనంలో వారికి విద్యాభ్యాసం చేసిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించుకొని అలనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అదే పాఠశాలలో 6వ తరగతి నుంచి టెన్త్ వరకు చదువుకొని 20 ఏళ్ల తరువాత ఒకే వేదికపై కలుసుకోవడంతో వారికి పట్టరాని ఆనందం కలిగిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులు చైతన్య రజని, శివప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్‌రెడ్డి, మనోహర్, లక్ష్మణ్, సౌభాగ్యలను సన్మానించారు. పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.